

◆నల్లగొండలో యువ ప్రభంజనం..
◆మెండెం కిరణ్ కుమార్‌కు భారీ మద్దతు!
◆రెండు వేల మందితో యువ గర్జన..
◆కిరణ్ కుమార్‌కు జైకొట్టిన యువత..
◆గ్రాడ్యుయేట్ల గళం.. యువత బలం..
◆నల్లగొండలో కిరణ్ కుమార్ సందడి.
◆యువత కదిలింది.. నల్లగొండ మురిసింది!
◆నిరుద్యోగుల గొంతుకగా కిరణ్ కుమార్..

# తొలి అడుగే ప్రభంజనం

## మెండెం కిరణ్‌కు నీరా'జనం'

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన మెండెం కిరణ్ కుమార్‌కు మద్దతుగా నల్లగొండలో నిర్వహిం చిన యువ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. తొలి అడుగే ప్రభంజనంలా నల్లగొండలో ప్రముఖ విద్యావేత్త మెండెం కిరణ్ కుమార్‌కు యువత నీరాజనం పలికింది. ఈ కార్యక్రమానికి రెండు వేలకు పైగా యువత హాజరు కావడంతో ప్రాంగణం సందడిగా మారింది. పెద్ద సంఖ్యలో యువత, పట్టభద్రులు తరలిరావడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కదం తొక్కిన యువత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో యువత, నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్ల సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ నిర్వహించిన ఈ సమ్మేళనానికి యువత నుంచి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, విద్యారంగం, నిరుద్యోగ సమస్యలు తదితర అంశాలపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ యువ ఆత్మీయ సమ్మేళనానికి ప్రముఖ విద్యావేత్త ప్రసన్న హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువత భవిష్యత్తు, విద్య, ఉపాధి వంటి అంశాల ప్రాధాన్యతను కార్యక్రమంలో ప్రస్తావించారు. యువత పెద్ద సంఖ్యలో ఒకే వేదికపైకి రావడం కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. నిరుద్యోగ జేఏసీ నేతల సందడి కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నేతలు వంశీ, ఇంద్ర నాయక్, స్మార్ట్ ప్రవీణ్, శంభు నాయక్, నవీన్ పట్నాయక్, చెర్రీ ప్రవీణ్, నరసింహ, బాలకోటి, చేకూరి చైతన్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**"యువతే మార్పుకు బలం"**
**విద్యావేత్త ప్రసన్న హరికృష్ణ**

యువతే మార్పుకు బలం అని, యువత రాజకీయాల్లోనూ రాణించాలని ఎందరో నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన ఘనత విద్యావేత్త మెండెం కిరణ్‌కు దక్కుతుందని ప్రముఖ విద్యావేత్త ప్రసన్న హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత సమస్యలను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పట్టభద్రుల ఆకాంక్షలు, నిరుద్యోగుల ఆశలు, యువత భవిష్యత్తు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నల్లగొండలో జరిగిన ఈ భారీ యువ సమ్మేళనం ఎన్నికల ప్రచారంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగుల ఇబ్బందులు, పట్టభద్రుల భవిష్యత్తు వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పట్టభద్రుల సమస్యలే కేంద్రంగా.. ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని గ్రాడ్యుయేట్ల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, వారి గొంతుకను వినిపించడం ప్రధాన అంశంగా ప్రచారం సాగుతున్నట్లు కిరణ్ కుమార్ మద్దతుదారులు నిరుద్యోగ జేఏసీ నేతలు వంశీ, ఇంద్ర నాయక్, స్మార్ట్ ప్రవీణ్, శంభు నాయక్, నవీన్ పట్నాయక్, చెర్రీ ప్రవీణ్, నరసింహ, బాలకోటి, చేకూరి చైతన్య, సుమన్ తదితరులు తెలిపారు. ప్రత్యేకంగా యువతలో నెలకొన్న నిరుద్యోగ సమస్య, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న పట్టభద్రుల పరిస్థితి, ఉపాధి అవకాశాల అవసరం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు. నల్లగొండలో జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనానికి రెండు వేలకు పైగా యువత హాజరు కావడంతో నిర్వాహకుల్లో ఉత్సాహం నెలకొంది. యువత నుంచి లభించిన స్పందనతో రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా పట్టభద్రులను కలుసుకునేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. పట్టభద్రుల సమస్యలపై నిరంతరం ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించడంతో పాటు, యువతను ఏకం చేసే దిశగా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

**తొలి అడుగులోనే భారీ స్పందన..**
**రెండు వేలకు పైగా యువత హాజరు**

నల్లగొండ యువత తలచుకుంటే సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం సాధ్యమని ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మెండెం కిరణ్‌కుమార్, ప్రముఖ విద్యావేత్త ప్రసన్న హరికృష్ణ అన్నారు. యువతే దేశానికి, సమాజానికి అతిపెద్ద బలమని, తమ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై అవగాహనతో ముందుకు సాగాలని వారు సూచించారు.ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మెండెం కిరణ్ కుమార్కు మద్దతుగా నల్లగొండలో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. యువతలో చైతన్యం అవసరంవిద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగం వంటి అంశాలు యువత భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయని ప్రసన్న వారు పేర్కొన్నారు. యువత తమ సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిపై చర్చించి, పరిష్కారాల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు సాగాలని సూచించారు. కేవలం అవకాశాల కోసం ఎదురుచూడకుండా తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని వారు అన్నారు. యువతలో చైతన్యం పెరిగినప్పుడే సమాజంలో సానుకూల మార్పుకు బాటలు పడతాయని పేర్కొన్నారు. నల్లగొండలో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనానికి రెండు వేలకు పైగా యువత హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో యువత తరలిరావడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఇదే ఉత్సాహం మిగతా జిల్లాల్లోనూ కనిపించేలా ఉంది.